విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

రాష్ట్ర స్థాయి సీఎం కప్ టోర్నమెంటుకు క్రీడా జట్ల ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర స్థాయి ఏపి సి.యం కప్ టోర్నమెంట్‌లో పాల్గొనబోయే నెల్లూరు జిల్లా హాకీ, ఖో.ఖో, బాల్ బ్యాడ్మింటన్ మహిళ, పురుషుల క్రీడా జట్ల ఎంపికలను స్థానిక ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ బోర్డ్ మెంబర్ కాలువ నరసింహులు, సెట్నెల్ డియస్‌ఏ. ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పుల్లయ్య, చీఫ్ కోచ్ ఆర్కెయతీరాజ్, ప్రారంభిం చారు. ఈ ఎంపికలకు జిల్లా నలు మూలల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు యం. గిరి ప్రసాద్, సెక్రెటరీ కె. గురుప్రసాద్ , బాల్ బాడ్మింటన్ సెక్రటరీ యం.శ్రీనివాసా వ్యయామ ఉపాధ్యాయులు, డియస్‌ఏ శిక్షకులు పాల్గొ న్నారు. ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, కబడ్డి వాలీ బాల్‌లో ఎంపికలు నిర్వహిస్తారు.

బాలికల మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు గురుకుల పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న బాలికల మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు.వెంకటగిరి పట్టణంలోని టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతంలో బాలికలు తలదాచుకున్నారు. సంక్రాంతి సెలవుల నుండి నిన్ననే హాస్టల్ కు తిరిగిరావడంతో ఒంటరి తనం గా ఫీలై బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమానం అందజే స్తామని యువ న్యాయవాది, హైకోర్టు లైఫ్ మెంబర్ ఇర్ల వెంకట రమణయ్య తెలిపారు. మంగళవారం ఆయన నెల్లూరులో విలేకరు లతో మాట్లాడుతూ తన స్వగ్రామమైన దగదర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులను ప్రోత్సహిం చేందు కు, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా వారిని సిద్ధం చేసేందుకు ఈ నగదు బహుమానాలు అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 9.5 మార్కులు పైన సాధించిన వారికి నగదు బహుమానం ఇస్తామని ఆయన వివరించారు.

చంద్రశేఖర్ రెడ్డి గెలుపునకు కృషి

పలు విద్యా సంస్థల ప్రతినిధుల వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :పలు ప్రైవేటు విద్యా సంస్థల కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లను తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నగరి, పుత్తూరు పరిధిలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సహాయ, సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డికి వారు అభినందనలు తెలిపి.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా ఉంటామని చెప్పారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులందరికి అండగా ఉంటూ సేవ లంది స్తానని చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

వేగం కన్నా ప్రాణం మిన్న జాగ్రత్తగా వాహనాలు నడపాలి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:వాహనదారులు వారి వారి కుటుంబ సంక్షేమం భద్రత కోసం వేగాన్ని అదుపు చేసుకొని అవ స రమైన మేర ప్రయాణాలు సాగించాలని వేగం కంటే ప్రాణం విలువైనదని ఆత్మకూరు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపారు.జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏ ఎస్ పేట మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు ప్రమా దాలపై అవగాహన, ర్యాలీ విద్యార్థులతో నిర్వహించారు. మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రాములు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ లు విద్యార్థులతో కలిసి స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి నగర కణ సెంటర్ దర్గా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భం గా బ్రేక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపా లని అందువల్ల ప్రమాదాలు జరిగితే ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చు అన్నారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ వాహనాలలో పరిమితికి మించి అధికలోడుతో ముఖ్యంగా ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించి ఆటోలు నడపాలని లైసెన్సులు లేకుండా ఆటోలు నడిపితే చర్యలు తప్పవ న్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

సీడీపీఓ సూపర్ వైజర్లు ఆధ్వర్యంలో బాలికా సంరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-మనుబోలు: జిల్లా శిశు సంక్షేమ శాఖ పీడీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన మనుబోలులో మంగళవారం వెంకటాచలం సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలికా సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలికలను పుట్టినిద్దాం..చదవనిద్దాం.. అని పిలిపించారు. ఆడపిల్లల అభివృద్ధికి పాటుపడాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ర్యాలీ అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమం వెంకటాచలం, ముత్తుకూరు, మండలాలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నా రు. ముఖ్యంగా భ్రూణ హత్యలు అత్యాచారాలు అరికట్టేందుకు కృషి చేస్తా మన్నారు. బాలికలను సంరక్షించుకుందాం.ప్లే కార్డులతో నినాదాలు ఇస్తూ హై స్కూల్ నుండి కోదండరాంపురం సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. వైయస్సార్ విగ్రహం వద్ద బాలికలు అంగన్ వాడీ టీచర్లు మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపరు వైజర్లు ఆది నారాయణమ్మ, రంగమ్మ ,బాలుర హై స్కూల్ హెచ్ఎం డేవిడ్, సిసి జయమ్మ , దేవమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, సుగుణ, కామేశ్వరి,లక్ష్మి, మునెమ్మ ,విజయ, సంపూర్ణ , దొరసానమ్మ, ముత్యాలమ్మ ,విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: రహదారి భద్రత అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ప్రమాదాలను నివారించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళ వారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటుందని, రోడ్డుపై అవసరమైన చోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోందని, మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రాణ నష్టం జరగకుండా 108, 104 సేవలు అందుబాటులో ఉంచిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత గా రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ, తమ ను తాము మార్చుకోవాలని, అప్పుడే మార్పు కనిపిస్తుందన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో అధికారులు గుర్తించిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా ఆర్టీసీ డ్రైవర్లకు, సిబ్బందికి విశ్రాంతి తీసుకునేందుకు వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరిలో స్వచ్ఛం దంగా మార్పు రావాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రతినిత్యం వాహనాల్లో ప్రయాణించేవారు నియమా లను పాటిస్తూ ప్రమాదాల నివార ణ తమ వం తు బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు నడిపే సమయం లో నిర్లక్ష్యం, అలసత్వం వల్ల అనేక ప్రమాదాలు జరిగి, ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని ఆమె సూచించారు. తొలుత రోడ్డు భద్రతా వారోత్సవాల్లో చేపట్టిన కార్యక్రమాలను, జిల్లాలో రోడ్డు ప్రమాదాల వివరాలను, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలను ఉప రవాణా కమిషనర్ చందర్ క్లుప్తంగా వివరించారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మంత్రిచేతుల మీదుగా మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌పి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఉప రవాణా కమిషనర్ చందర్, నేషనల్ హైవేస్ పిడి గోవర్ధన్, జడ్పీ సీఈవో చిరంజీవి, డీఎంహెచ్‌వో పెంచలయ్య, రోటరీ క్లబ్ గవర్నర్ సతీష్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి దక్షిణామూర్తి, రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్లు, పలువురు జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర- నెల్లూరు: అల్లూరు మండలం పరిధిలోని జగనన్న గృహ నిర్మాణాలకు సంబంధించిన లే అవుట్లను కావలి ఆర్డీవో శీనా నాయక్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నార్త్ ఆములూరు బట్రకాగోల్లు, అల్లూరు టైలర్స్ కాలనీ మొదలగు లేఅవుట్లను పరిశీలించి గృహ నిర్మాణ పనులు వేగ వంతంగా ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీ రామకృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ మృదుల, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ ఏఈ జలీల్ సుధీర్, ఎంపీడీఓ, ఏపీఎం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొ న్నారు.

ప్రజల సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అన్నీ వర్గాలకు అండగా వుంటూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసెంట్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి తెలిపారు. మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలంలోని దుగ్గుంట గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాలకు అండగా వుంటూ, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నా రన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు మంత్రి తెలిపారు. గడిచిన 3 సంవత్సరాల కాలంలో ఈ గ్రామంలో వి. పుల్లయ్య కుటుంబానికి వివిధ పథకాల కింద 8 లక్షల రూపాయల మేర లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇలా గ్రామంలోని ప్రతి కుటుంబం 6 లక్షల నుండి 8 లక్షల రూపాయల వరకు వివిధ పథకాల కింద లబ్ధి పొందడం జరిగిందని మంత్రి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజక వర్గంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలను సమగ్రంగా, సంపూర్ణంగా అభివృద్ధే లక్ష్యంతో పనిచేస్తు న్నట్లు మంత్రి అన్నారు. మంత్రివెంటవైఎస్ఎంపిపి చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో నగేష్ కుమారి, వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మైనార్టీ స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లపై స్పందించాలి ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: కేంద్ర కమిటీ ఆపివేసిన మైనార్టీ స్కాలర్‌షిప్‌లు, ఫెలో షిప్ లను సాధించుకోవడంలో భాగంగా ఈ రోజు ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో నగర ఎమ్మెల్యే పి అనిల్ కుమార్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్, నగర్ కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్, షేక్ రియాజ్, సాదిక్, షఫీ పాల్గొన్నారు. వినతి పత్రం అనంతరం శాసన సభ్యులు పి. అనిల్ కుమార్ స్పందించి ఈ విషయా న్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

గిరిజన కాలనీ రహదారికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీ ఏ సంస్థలో ని ఏపీవో అడ్మిన్ జోత్స్న కి నెల్లూరు రూరల్ మండల పరిధి లోని 31వ డివిజన్ లోని అంబాపురం గిరిజన కాలనీకి రహదారికి వీధిలైట్లు లేకపోవడం వల్ల నిత్యం చీకటిమయమైన దాదాపు కిలో మీటరు వరకు నానా ఇబ్బం దులు పడుతూ రాకపోకలను సాగించ లేక యానాదులు చాలా ఇబ్బం దులు పడుతున్నారని వారికి యుద్ధ ప్రాతిపదికన రహదారి లైట్లు వేయాలని వినతి పత్రం సమర్పించారని ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బి ఎల్ శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, యువజన విభాగం జిల్లా కన్వీనర్ బ్రహ్మయ్య, మహిళా నాయకురాలు చెంచులక్ష్మి , వెంకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మురళి, మస్తానయ్య, యాపిసరి మురళి పాల్గొన్నారు. స్పందించిన ఏపీఓ అడ్మిన్ త్వరగా రహదారి లైట్లు వేయించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఉపాధి హామీ సిబ్బందితో డ్రామా పీడీ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు పట్టణం లోని మండల ప్రజాపరి షత్ కార్యా లయ సమావేశ హాలులో మంగళవారం మండలాభి వృద్ధి ఆధికారి అమోసు బాబు ఆధ్వర్యంలో, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల ఉపాధి హామీ సిబ్బందితో డ్వామా పీడీ వెంకట్రావుతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ వెంకటరావు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో పనిదినాలు కల్పించాలని, చేసిన పనికి కనీస వేతనం రోజుకు 250 వచ్చేలా సిబ్బంది తగు సూచన లు చేయాలని , యాప్ లో ప్రతి రోజు హాజరు వివరాలు నమోదు చేయాలని,అర్హత కలి గిన ప్రతి ఒక్క వ్యక్తికి పనికల్పించేలా సిబ్బంది చూడాలని తెలి పారు. ఈ కార్యక్రమం లో ఎపిడి శ్రీహరి రెడ్డి, రాపూరు,కలువా యి,సైదాపురం మండ లాల ఎన్.ఆర్.ఇ.జి. యస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు: జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరం లో గవర్నమెంట్ మోడల్ హైస్కూల్‌లో భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ సింగ్ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై, విద్య, హక్కులు గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ హెడ్మాస్టర్ నారాయణ రావు సుప్రియ సువర్ణ , ప్రియ వచ్చారు. స్కూల్లో సుమారు 300 బాలికలు అంద రికీ బిస్కెట్స్, ఫైవ్ స్టార్ చాక్లెట్స్ అందించారు. యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ స్త్రీ లేని సృష్టి లేదని, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భేటీ బచావో బేటి పడావో అనే సంక్షేమ పథకాన్ని మన బాలికల కోసం తీసుకువచ్చామన్నారు. స్త్రీలను పూజించే దేశం ఏదైనా ఉందంటే అది మన భారతదేశం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం మండల అధ్యక్షులు శివ, కశ్యప్, 47 వార్డు అధ్యక్షులు కార్తీక్, మనీ, మండల అధ్యక్షులు కృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాజా మస్తాన్ పాల్గొ న్నారు.

పోలేరమ్మ గుడికి శ్రీనాథరెడ్డి చేయూత

విశాలాంధ్ర-మనుబోలు: శ్రీ సేవానాథన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి కోదండరాంపురం చంద్రమౌళి నగర్ లో వెలసి ఉన్న పోలేరమ్మ గుడికి 2 లక్షల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టారు. అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన సందర్భంగా అక్కడ ప్రజలు శ్రీనాథ్ రెడ్డి ని ఆహ్వానించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం శ్రీనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అక్కడికి వచ్చినటువంటి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకున్నారు. ఆ క్రమంలో కందుకూరు శ్రీనివాసులు ఇటీవల నాగుపాము కరిచి అనారోగ్యం పాలయ్యారు. తద్వారా అతని కుటుంబం పోషణకు ఇబ్బంది పడుతుందని తెలియజేయగానే ఉదార హృదయం తో శ్రీనివాసు లు కుటుంబ పోషణకి 20 వేల రూపాయలు నగదును అందించారు. సీఎం నగర్ లో శ్రీనాథ్ రెడ్డికి అశేష జనాదరణ లభించింది. అనంతరం మనుబోలు జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో ఉన్న భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ఆయన జన్మదిన వేడుకలు భవిత కేంద్రంలో జరుపు కున్న విషయం తెలిసిందే. అక్కడికి విచ్చేసి మరికొన్ని ఆట వస్తువులు భవిత కేంద్రంలో ఉన్న పిల్లలకి అందించారు. ఈ కార్యక్రమంలో, ఆంధ్ర చెఫ్ అధినేత బోల్లు రాంప్రసాద్ ,హెడ్మాస్టర్ డేవిడ్, ట్రస్టు సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చింతచెట్టు కొమ్మవిరిగిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ప్రమాదవ శాత్తు చింత చెట్టు కొమ్మవిరిగిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండ లంలోని అత్తింటివారిపాలెం గ్రామంలో చోటు చేసుకొంది. ఎస్ ఐ సుదర్శన్ యాద వ్ తెలిపిన వివరాల ప్రకారం మండ లం లోని అత్తింటివారిపాలెం గ్రామా నికి చెందిన నడిపినేని రమేష్ అను అతను నడిపినేని గోవిందయ్య కు చెందిన చింతచెట్టు కొట్టడానికి నడిపినేని రమేష్ వెళ్లి చింతచెట్టు కొడుతుండగా ప్రమాదవశాత్తు చింతచెట్టు కొమ్మవిరిగి నడిపినేని రమేష్ (39)పై పడడం తో మృతి చెందాడు నడిపినేని రమేష్ తండ్రి మాల కొండయ్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం మార్టంమిత్తం కందుకూరు ఏరియావైద్యశాలకు తరలిం చి నట్లు ఎస్ఐ సుదర్శన్ యాదవ్ తెలిపారు.

తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా వడ్లమూడి రమేష్ చౌదరి

విశాలాంధ్ర - నెల్లూరు: టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదే శాల మేరకు టిడిపి రాష్ట్ర తెలుగు యువత కమిటీలో అదనపు నియామకాలు చేస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ప్రకటనను విడుదల చేశారు. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజక వర్గానికి చెందిన వడ్లమూడి రమేష్ చౌదరిని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా నియమించారు. తనకు పదవి దక్కటంతో రమేష్ చౌదరి టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శాలువాతో సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం గౌరవరం వద్ద డివైడర్ ను కారు ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందాగా, ఇద్దరి కి స్వల్ప గాయాలు అయ్యాయి. మంగళ వా రం హైదరాబాదు నుండి ఉమ్మడి నెల్లూరు జిల్లా దొరవారి సత్రం మండలం తనియాలి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తనియాలి గ్రామ మాజీ సర్పంచ్ సంచి రవణమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాద సమయంలో కారులో ఐదు మంది ఉండగా వారిలో ఒక చిన్నారి కూడా ఉన్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం వారి బంధువులు నెల్లూరుకు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కావలి రూరల్ పోలీసులు విచారణ చేపడుతున్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం వంద రోజులు సందర్భంగా వేడుకలు

విశాలాంధ్ర -కోవూరు: గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా కోవూరు నియోజక వర్గంలో మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్ల పరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గడప, గడప కు కార్యక్రమం వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా నేడే పడుగు పాడు క్రికెట్ గ్రౌండు లో వేడుకలు నిర్వహిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండ లి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 7గంటలకు మొదలై అనంతరం వాగు మిట్ట నుండి గడప గడప సాగుతోంది. పెద పడుగుపాడు తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన చేస్తారు. ఈ కార్యక్రమం ను విజయ వంతం చెయ్యాలని ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి అన్నారు.

ఆడపిల్ల దేశానికే గర్వకారణం

విశాలాంధ్ర- కోవూరు: ఆడ పిల్ల లను పుట్టనిద్దాం.. నవ నిర్మాణానికి సహక రిద్దాం ఆడపిల్ల దేశానికే గర్వ కారణ మని గుమ్మళ్ళ దిబ్బ ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమిత్ర అన్నారు. మంగళవారం గుమ్మళ్ళ దిబ్బ గ్రామంలో ఉన్న ప్రభుత్వం పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు ఆడపిల్ల విలువలు గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఆహారం, ఆరోగ్యం, దిశ యాప్, బాల్య వివాహాలు, అక్రమంగా రవాణాలు తదితర అంశాలు గురించి సూచించారు. ఈ కార్యక్రమం లో గుమ్మడి మల్లికార్జున, మహిళా సంరక్షణ సిబ్బంది తేజస్విని తదితర గ్రామాలు అంగన్ వాడి టీచర్స్, పాల్గొన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-లింగసముద్రం : చట్టాలపై బాలికల అవగాహన కలిగి ఉండాలని లింగసముద్రం ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు చెప్పారు.మంగళవారం ఆయన లింగ సముద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని, కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మహిళా పోలీసు కలిసి శ్రీదేవి , ప్రియాంకతో కలిసి సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత ఫోక్సు చట్టం, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు, అలాగే బాలికల భవిష్యత్తు గురించి ఆయన వారికి సలహాలు సూచనలు అందజే శారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జ్యోతిర్మయి ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో బాలికల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనం జాతీయ బాలికా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకుపతి ఆచార్య జి యం సుందరవల్లి , పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకుపతి ఆచార్య జి యం సుందరవల్లి మాట్లాడుతూ ప్రతి అమ్మాయి సమాజంలో ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్షించారు. నేటికి కూడ సమా జంలో బాలికల పట్ల వివక్షత కొనసాగుతున్నది అని వారి తల్లి దండ్రులు బాలబాలికలిద్దరిని సమాన స్థాయిలో ప్రోత్సాహించాలని కోరురారు.

బాలికలు రక్షణ పై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ

విశాలాంధ్ర - కావలి : సమాజంలో బాలికలు హక్కులు, రక్షణపై అవగాహన కలిగి ఉండాలని కావలి ఒకటవ పట్టణ ఎస్సై ఆదిలక్ష్మీ అన్నారు. పట్టణంలోని జడ్పి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం ను 'మీకోసం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, అందరు ఉన్నత విద్యావంతులై, సమాజంలో వివిధ హోదాలలో ఉండాలని, తద్వారా సమాజానికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు. సంస్థ గౌరవ సలహాదారులు యం. మాలకొండారెడ్డి మాట్లాడుతూ బాలికలు రక్షణ కొరకు 100, 112, 181,1098 హెల్ప్ లైన్లను వినియోగించుకోవాలని తెలిపారు. తదుపరి మహిళా ఎస్సై ఆదిలక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయురాలు తనూజ, ఉపాధ్యయులు వాణి, సుకుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, సంస్థ జాయింట్ సెక్రటరీ ఆవులమంద శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్తి సందీప్ కుమార్, పి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

శ్మశానానికి హద్దులు చూపండి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం లోని కాగితాలపూరు గ్రామంలోని విశ్వ బ్రాహ్మ ణుల స్మశాన స్థలం అక్రమణదారుల నుంచి కాపాడాలని విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు తహశీల్దార్ సుధీర్ ను కోరారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండలంలోని కాగితా లపూరు గ్రామంలో సర్వే నెంబర్ 92/2 లో 74 సెంట్ల భూమిలో విశ్వ బ్రహ్మణులకు శ్మశాన స్థలంగా కేటాయించారని, తరాతరాలుగా అక్కడే అంతిమ సంస్కరాలను చేస్తున్నా మన్నారు. అయితే స్థలాలకి హద్దులు లేకపోవడంతో అక్రమణాలకు గురి అవుతుందని తెలిపా రు. హద్దు లు చూపించితే చుట్టు కౌంపౌండ్ వాలును నిర్మించుకుంటామని వారు తెలిపా రు. అందుకు స్పందించిన తహశీల్దార్ సుధీర్ రెండు రోజులలో సర్వే చేసి హద్దులు చూపి స్తామని, అక్రమణాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అలూరు రాము అచారీ, గౌరవాధ్యక్షుడు జగదీష్ బాబు, సంఘనాయకులు ముని కృష్ణయ్య తదితరులున్నారు.

బాలికల సంరక్షణపై అవగాహన పెరగాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: బాలికల సంరక్షణ విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితాంబ తెలిపారు. మంగళ వారం బ్రహ్మదేవుని పంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె కిషోర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంరక్షణకు అనేక చట్టాలు చేస్తున్న సమాజంలో వారిపట్ల అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాలు చేయడం వల్ల భవిష్యత్తులో వారికి ఎదురయ్యే సమస్యలను, పిల్లల నడవడిక పట్ల తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాజంలో బాలికల పట్ల జరుగుతున్న అరాచకాలను ప్రతి ఒక్క తెలుసుకోవాల్సి ఉందన్నారు. గుడ్ టచ్, గ్రాడ్ టచ్ లపై వారికి అవగాహన కలిగించాలన్నారు. ఎదిగే వయసులో ఆడపిల్ల ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఏటి బచావో భేటీ పడావో పై కూడా అవగాహనకల్పించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ గురించి , దిశా యాప్ గురించి కూడా తెలుసుకుని ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సాయి ప్రసాద్, టీచర్లు కరుణాకర్ రెడ్డి, ఉదయ భాస్కర్, పర్వీన్, సచివాలయ ఏఎన్ఎం చంద్రకళ, మహిళా సంరక్షకురాలు కామేశ్వరమ్మ, పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు హరి కుమారి, రాజేశ్వరి, సుమలత, పెంచలమ్మ, అపరంజి, భాగ్యలక్ష్మి, గీతాదేవి పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహిగా జగన్ రెడ్డి మిగిలిపోయాడు

- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : ముస్లింలకు అందాల్సిన ఏ ఒక్క పథకం వైసిపి ప్రభుత్వంలో అందకూడా చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లింల ద్రోహిగా మిగిలిపోయాడని కావలి నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలోని 35వ వార్డు వైకుంటపురంలో సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నాగూర్ మీరావలి దర్గాలో ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ప్రజలందరూ మాకు రంజాన్ తోఫా రావడంలేదని, దుల్హన్ పథకాలు వర్తింప చేయడం లేదని, గత నాలుగు సంవత్సరాలుగా మా ప్రాంతానికి ఎటువంటి నాయకులు గానీ, అధికారులు కానీ వచ్చి పరామర్శించిన దాఖలాలు లేవని వాపోయారు. ఆరోగ్యం సరిగా లేక ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న వారికి, ప్రభుత్వ పథకాలు నిలిపివేసి వారి జీవితాలు నిర్వీరం చేసిన కుటుంబాలకు వీలైనంత ఆర్థిక సహాయాన్ని అందించారు. వార్డులో ప్రజల బాధలు చూసి చలించిపోయిన సుబ్బానాయుడు వారితో మాట్లాడుతూ బటన్ నొక్కి ప్రజలకు పథకాలు అందిస్తున్నానని, వారికి ఏ బాధలు, సమస్యలు లేవని ముఖ్యమంత్రి చేస్తున్న ప్రచారం పూర్తిగా బూటకమని, జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్యాస్ ధర రెండింతలు పెరిగిందన్నారు. రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఇసుకను అమ్ముకుంటున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని, ఇసుకను వ్యాపారంగా మార్చిన రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ మారిపోయిం దన్నారు. మూడు న్నరేళ్ళ వైసీపీ పాలన లో వనరులను దోచు కోవడం, ధరల పెంపు తో ప్రజలను వేధించడం, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం తప్ప సాధించింది ఏమీలేదన్నారు. రైతులను ముప్పతిప్పలు పెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. మీ సమస్యలను తెలుసుకోవడానికి ఈ వార్డు పర్యటన చేస్తున్నానని, త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుందని, మీ సమస్యలను తప్పక పరిష్కరించి ఈ వార్డు అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ కిషోర్ బాబు, యూనిట్ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, కుందుర్తి కిరణ్ కుమార్, తుళ్లూరు శ్రీనివాసులు, నౌషాద్, మనోహర్, మద్దసాని మల్లికార్జున, బూత్ కన్వీనర్ ఖాదర్ బాషా, నగూర్ షరీఫ్, ప్రేమ్, మనోహర్, పల్లపు నారాయణ, నలమోతు శ్రీనివాసులు, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, పులివర్తి రవీంద్ర పాల్గొన్నారు.

లోకేష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రాపూరు మండలం పెనుబర్తి లో టిడిపి ఉపాధ్యక్షులు ఎస్‌డి ఖాజా మోహిద్దిన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి నోవా బ్లడ్ బ్యాంక్ వారికి 150 మందిచే రక్తం దానం చేశారు. ఈ కార్యాక్రంలో గ్రామ పార్టీ పెంచల స్వామి ప్రధాన కార్యదర్శి మట్టం శ్రీనివాసులు, ఐటీడీపీ రత్నం యాదవ్, గ్రామ పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఓబులాయిపల్లి గ్రామ నాయకులు ఎస్ కె మౌలాలి కె.ప్రసాద్ వై. పెదపెంచలయ్య, గ్రామ సీనియర్ నాయకులు నాలి నరసింహులు కట్టి పోయిన పెంచలయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై సమిష్టి కృషి: ఎమ్మెల్యే



విశాలాంధ్ర- మర్రిపాడు: కంపసముద్రంలో గడప గడపకు మన ప్రభుత్వంపై రివ్యూ సమావేశం అధికారు లు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కంపసముద్రం గ్రామంలో సోమవారంగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చినఅర్జీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. దేశ ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టే సంక్షేమ పథకాలపై ఆసక్తిగా గమనిస్తున్నా రన్నారు. అంతేకాకుండా ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకం అందేరా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయాల ఏర్పాటు వల్ల వాలంటీర్ వ్యవస్థ వచ్చిందని, వాలంటీర్లు తమ పరిధిలోని 50 కుటుంబాలకు నిరంతరం మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి గడపకు వాలంటీర్లు తిరుగుతున్నా రన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రతి -అర్జీపై లబ్దిదారులను ప్రత్యేకంగా పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలన్నారు. అధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, రెవెన్యూ సమస్య లన్నింటిని సత్వరమే పరిష్క రించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారి పనులను పరిష్క రించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి గ్రామస్తు లందరూ ఐక్యంగా కలసి మెలసి ఉండా లన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనుల్లో భాగంగా కంపసముద్రం వద్ద రిజర్వాయర్ నిర్మిస్తున్నామని అన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయిన తరువాత ఈ ప్రాంతమంతా సస్య శ్యామ లంగా మారు తుందన్నారు. ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

దర్గా అభివృద్ధి పనుల్లో విమర్శలు తగదు: అబూబకర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 15కోట్లతోఅభివృద్ధి పనులు చూసి ఓర్వలేక పోతున్నారని, పనిగట్టుకుని విమర్శలు చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, నెల్లూరు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన బారాషాహీ దర్గా అభివృద్ధి పనుల్లో రాజకీ యం చేస్తూ విమర్శలు చేయడం తగదని బారాషాహిద్ దర్గా ఈద్గాహ్ ఖతిబీ ఇమాం హాజరత్ అబూబాకర్ పేర్కొన్నా రు. నెల్లూరు బారాషాహీద్ దర్గాలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళ వారం దర్గా కమిటీ పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భం గా అబూబకర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దర్గా అభివృద్ధికి 15కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు. ముస్లిం మైనార్టీ నేతలు, దర్గా కమిటీ అభివృద్ధి కోసం అనేకసార్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దృష్టికి నిధులు కావాలని దర్గా కొచ్చే భక్తుల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకు వెళ్లగా ఈ నిధులను మంజూ రు చేశారన్నారు. ఎన్ఆర్‌పీ, ఎన్ఆర్‌సీ చట్టాలకు వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీల తరపున అండగా నిలిచిన ఏకైక ఎమ్మెల్యేగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తమ మనసుల్లో నిలిచి పోయారన్నారు. దర్గాలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతుంటే దాన్ని ఓర్వలేక కొంతమంది విమర్శలు చేయడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ముస్లిం మైనార్టీ లందరూ ఐక్యంగా అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అభివృద్ధికి ఆటకం కలిగించే విధంగా ఒకరిద్దరు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రపంచంలోనే బారాషాహిద్ దర్గాకు అత్యంత గుర్తింపు ఉందని దర్గా ప్రతిష్టకు తగిన విధంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా బారాషాహిద్ దర్గా అభివృద్ధి, ప్రతిష్టకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈద్గాహ్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షకీల్ అహమ్మద్, కమిటీ సభ్యులు సయ్యద్ అబ్దుల్ రషీద్,షేక్ ఇస్మాయిల్ ,షేక్ జాఫర్ షరీఫ్, సయ్యదరి యాజుద్దీన్, సయ్యద్గాయాజుద్దీన్, షేక్ అల్లబక్షు, మహమ్మద్ జవాదుల్లా షేక్ సాదిక్ పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం ఎవరి తరం కాదు: పోలంరెడ్డి

విశాలాంధ్ర -కోవూరు: అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి చీకటి జీవోలు తెచ్చినా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్ట బోతున్న పాదయాత్రను ఆపడం ఎవరికి సాధ్యం కాదని లోకేష్ కు తాము అందరం సైనికులా పని చేస్తామని టీడీపీ కోవూరు నియోజకవర్గం ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. కోవూరులో ఆంజనేయులు స్వామి గుడి లోకేష్ జన్మదినంను పునస్కరించుకొని 101 కొబ్బరి కాయలు కొట్టి ఆయన పాదయాత్ర జయం కావాలని పూజలు చేసి అనంతరం టీడీపీ కార్యాలయంలోకేక్ కట్ లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు జరిగిన పాదయాత్రకు ఎవరు అడ్డు పడలేదని, ఆనాడు టీడీపీ అధికారంలో ఉందని, జగన్ పాదయాత్ర కు ఇబ్బంది జరగకుండా పోలీస్ పహారాను టీడీపీ ప్రభుత్వం కల్పించిన సంగతి మరిచి పోయి, నేడు టీడీపీ సభలను, రోడ్డు షోలను, పాదయాత్రలను చీకటి జీవో అడ్డుపెట్టుకొని ఆపాలనే ప్రయత్నం మంచిది కాదన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రం ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, అయితే వీరికి ఓడి పోతామన్నా భయం, బయలు దేరిందని, దినేష్ విమర్శించారు. 'మీకొక, న్యాయం, మాకొక న్యాయమా?' అంటూ ఏద్దేవా చేశారు. ప్రజలే తీర్పు ఇవ్వనున్నట్ల చెప్పారు. ప్రజల్లో వచ్చిన స్పందనను ఎవరూ ఆపలేరన్నారు. తెలంగాణా లో షర్మిల, విజయమ్మ లు పాదయాత్ర ఎలా సాగుతోంది? గుర్తు పెట్టుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండలం టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, బీసీ సెల్ నాయకులు, బాల రవి, పట్టణం అధ్యక్షులు, నాటకరాణి వెంకట్,బెల్లం కొండ విజయ్, పైరోజ్, హరి, పాలపర్తి శ్యాం. కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, మందా రవి కుమార్, ముసలి సుధాకర్, సూరి శెట్టి శీను, మురళి, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం వేడుకలు ఆపార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్స్ ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు కోదండరామయ్య, కొత్తపల్లి రమేష్,మల్లిఖార్జున యాదవ్, అలిముతు, విజయ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపుతున్న మాలేపాటి

- విస్తృతంగా చేపడుతున్న ఇంటింటికి టిడిపి
- కష్టాల్లో ఉన్న శ్రేణులకు పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత
- నియోజకవర్గంలో ప్రతి నోటా సుబ్బానాయుడు మాట

విశాలాంధ్ర - కావలి : రాజకీయాల్లో మూడు దశాబ్దాల విశేష అనుభవం కలిగిన నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు తన రాజకీయ చతురతతో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. వారి కుటుంబం కూడా రాజకీయ కుటుంబం కావడంతో ప్రతి కార్యకర్త కష్టం, ప్రజల కష్టాలను దగ్గర నుండి చూడటంతో కార్యకర్తలను, ప్రజలను ఆదుకోవడంలో, సహాయం అందజేయడంలో ఎప్పుడూ ముందుంటూ వస్తున్నారు. 2019 ఎన్నికల తరువాత పార్టీ ఇంచార్జిలు పార్టీని వదిలేసినప్పుడు, ఎన్నో పదవులు అనుభవించి ఇతర పార్టీలోకి నేతలు వలసలు వెళ్ళినప్పుడు, కష్ట కాలంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి, కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూ నేనున్నానన్న ధైర్యం కల్పించి పార్టీని పటిష్ట పరచి, ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వివరిస్తూ, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా రావలసిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఇతర పార్టీల నేతలు కొంతమంది మాలేపాటి ని ద్వితీయ శ్రేణి నేత అని, మండల స్థాయి నేత అని విమర్శిస్తున్నప్పటికీ వాటిని లెక్క చేయక అట్టడుగు నుండి వచ్చిన నాయకునికే కష్ట, నష్టాలు తెలుసు అనే విధంగా పార్టీని పటిష్ట పరిచి, నేడు కావలి నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా విజయం సాధించే దిశగా క్యాడర్ ను బలోపేతం చేశాడు. కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకుడిని కలిసి వారిని పరామర్శించడం, ఆర్థిక సహాయం చేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు. ఇటీవల కావలి పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను దిగ్విజయం చేసి కావలి లో సుబ్బానాయుడు అంటే ఏమిటో నిరూపించుకున్నాడు. అంతకంటే ముందు జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటనను సైతం దిగ్విజయం చేశాడు. ఎంతో మంది ఎన్నో రకాలుగా కావలి నియోజకవర్గ అభ్యర్థిపై విష ప్రచారాలు చేస్తున్నా, తాను మాత్రం తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా పార్టీని బలోపేతం చేసుకుంటూ, ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ తానేంటో నిరూపించు కుంటున్నాడు. నియోజకవర్గంలో ఎవరి నోట విన్నా సుబ్బానాయుడు మాటే వినబడే విధంగా పార్టీ కార్యక్రమాలు, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొని జనాదరణ పొందుతున్నాడు. 2024 ఎన్నికల్లో సుబ్బానాయుడు నాయకత్వంలో తెలుగుదేశం జెండా కావలి నియోజకవర్గంలో ఎగరడం ఖాయమనేది కనిపిస్తుంది.

సిఎస్ఆర్ నిధులు అందించేందుకు పరిశ్రమలు ముందుకు రావడం హర్షణీయం: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజక వర్గంలో జగనన్న ఇళ్లు మంజూరైన గిరిజనులకు మరింత అండగా నిలవాలనే లక్ష్యంతో వారి ఇళ్ల నిర్మాణాలకు అదనపు సాయంగా సిఎస్ఆర్ నిధులను అందించేందుకు అనేక పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు రావడం హర్షణీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా సర్వేపల్లి నియోజక వర్గంలో ఎస్టీ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు అదనపు సాయంగా సిఎస్ఆర్ గ్రాంట్స్ కింద ఇమామి కంపెనీవారు రూ. 20 లక్షలు, సంతోషిమాత, కిసాన్ క్రాఫ్ట్ కంపెనీల వారు చెరో 10 లక్షలు మొత్తం రూ. 40 లక్షల విలువైన చెక్కులను, అంగీకార పత్రాలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తున్నారన్నారు. రూ. 1.80 నిధులను కేటాయిస్తూ, పొదుపు సంఘాల్లోని మహిళలకు అదనంగా మరో రూ. 35 వేల రుణాన్ని అందిస్తూ పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. అయితే ఎటువంటి ఆర్థిక స్తోమత, అవగాహన లేని గిరిజనులు సంఘ బంధాల్లో కూడా సభ్యులుగా లేకపోవడంతో వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వ అందజేస్తున్న రూ1.80 లక్షల నగదుకు అదనంగా మరో 15 వేల రూపాయలను సిఎస్ఆర్ నిధుల నుంచి సర్వేపల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఈ ఇళ్ల నిర్మాణాలను వేగంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గంలోని అనేక పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులను మంజూరు చేస్తూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం 2700, ఇటీవల పొదలకూరు లో మంజూరైన మరో 800 గిరిజనుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ 15 వేల చొప్పున అందించేందుకు సుమారు ఐదు కోట్ల రూపాయల మేర అవసరమవుతుందని చెప్పారు. ఇప్పటికే జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ వారు కోటి రూపాయలు, ఎన్సీసీ బ్రిక్ కంపెనీ సుమారు 20 లక్షలు విలువ చేసే సిమెంటు ఇటుకలను ఉచితంగా అందించారని, ఎస్ ఎన్ జె డిస్టిలర్స్ కంపెనీ రూ. 20 లక్షలను నేరుగా లబ్ధిదారులకు అందించిందని చెప్పారు. తాజాగా సంతోషిమాత, కిసాన్ క్రాఫ్ట్, ఇమామి కంపెనీలు మరో 40 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులను అందించడం శుభ పరిణామం అన్నారు. మరి కొన్ని కంపెనీలు ఆర్థిక సంవత్సరం పూర్తయిన తర్వాత సిఎస్ఆర్ నిధులను అందిస్తామని చెప్పారని, ఆ నిధులను కూడా గిరిజనుల ఇళ్ల నిర్మాణాలకు వినియోగిస్తామన్నారు. కలెక్టర్ చక్రధర్ బాబు ఇప్పటికే 700 కుటుంబాలకు రూ. 15వేల చొప్పున సియస్ఆర్ నిధులను విడుదల చేశారన్నారు. కలెక్టర్, పరిశ్రమల కేంద్రం జిఎం ఎప్పటికప్పుడు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతూ నిధుల సేకరణకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతోపాటు నియోజక వర్గం లోని అనేక పరిశ్రమల యాజమాన్యాల సహాయ సహకారాలతో గిరిజనుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం మారుతి ప్రసాద్, డిడి షఫీ అహ్మద్, హౌసింగ్ పీడీ వెంకట దాస్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర- చిట్టగుంట: బోగోలు మండలంలోని బోగో లు 1 సచివాల యం పరిధి లోని అంగన్ వాడి కేంద్రం లో మహిళలు, కిషోర బాలిక లకు చైల్డ్ సెక్స్ రేషియో, బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రభుత్వం చేస్తున్న చట్టాలపై, ఆడపిల్లల పట్ల నిర్లక్ష్యం, వివక్ష, ఆడపిల్లల రక్షణ భద్రతకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి సూపరువైజరు మహిళ పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూల్ టీచర్స్ ,మహిళలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి: ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: గ్రామ పంచాయతీ లోని గ్రామాలలో కార్యదర్శులు ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని ఎంపిడిఓ రఫిక్ అహ్మద్ తెలిపారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్ ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్ర మాల సకాలంలో నిర్వహిం చాలని, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించి వారికి అందేటట్లు చూడవ లసిన బాధ్యత సచివాలయ సిబ్బందేనని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేకుంటే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశం లోఈఓ సుమంత్ పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కరేడు విద్యార్థులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థునులు సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశా ల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న బుచ్చంగారి హేమలత, 8వ తరగతి చదువు తున్న నిరీష ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఆంధ్ర కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. వీరు గతవారం నెల్లూరు జిల్లా కోవూరులో జరిగిన నెల్లూరు జిల్లా జట్టు ఎంపిక పోటీలలో ప్రతిభ చూపి గతవారం రోజులుగా కోవూరులో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని తుది జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొద్దు శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

ఆడపిల్ల పుట్టడం దేశానికే గర్వకారణం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఆడపిల్లలు పుట్టడం దేశానికే గర్వకారణమని అంగన్వాడీ సూపర్వైజర్ కె. సునీత అన్నారు. మంగళ వారం కొండేపి ప్రాజెక్టు పరిధిలోని వలేటివారి పాలెం సెక్టార్ 2 పరిధిలోని చుండి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపరు వైజర్ సునీత హాజరై మాట్లాడుతూ "డిజిటల్ జనరేషన్ -అవర్ జనరేషన్ "అనే నినాదంతో బాలికలు ముందుకు దూసుకుపోవాలన్నారు. చదువులో, ఉద్యోగంలో ఆరోగ్యం లో బాలికలు ముందు వరుసలో ఉండాలన్నారు. ఆహారం, ఆరోగ్యం, దిశ యాప్, బాల్య వివాహాలు, అక్రమంగా రవాణా లు తదితర అంశాలు గురించి తెలియజేసి పిల్లలకు ఆడపిల్లల విలువలగురించి వివరిం చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్ సునీత , అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి,రాజ్యలక్ష్మి రమణమ్మ,వరమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ప్రస్తుత సమాజం లో మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆడపిల్లలను మగవారి కంటే తక్కువగా చూడొద్దని చిన్నతనం నుంచే ఆడపిల్లల్లో తక్కువ భావం అనేది లేకుండా సమానంగా చూడాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, ఎన్‌డిసిఆర్ ఎఫ్ ఆత్మకూర్ ఇన్చార్జి, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ ఎక్స్ కమిటీ మెంబర్ వెలగపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం లో ముఖ్య అతిథులుగా తహశీల్దార్ సుభద్ర, ఎస్సై నరేష్ ,ఎంపీడీవో ఆఫీస్ ఏవో శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్ వారి సహకారంతో మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం ను కస్తూరిబా గాంధి విద్యాలయం ఆవరణలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ,ఎన్ డి సి ఆర్ ఎఫ్ ఆత్మకూరు ఇంచార్జ్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా బాలిక దినోత్సవం నిర్వహించారు. ఎనిమిదవ తరగతి, 9వ తరగతి బాలికలకు జెండర్ ఈక్వాలిటీ (లింగ సమానత్వం) , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై వకృత్వపు పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన బాలికలు అందరికీ బహుమతులు అందించారు. ఫోక్సో చట్టం గురిం చి ఎస్ఐ నరేష్ దూరంగా తెలిపారు. ప్రభుత్వ పథకాలను గురించి ఎమ్మార్వో సుభద్ర , అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి ఏవో శ్రీనివాసరావు సుదీర్ఘంగా అన్ని విషయాలను తెలిపారు. మహిళా పోలీసులు మౌనిక గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లను గురించి విద్యార్థినిలకు తెలియజేశారు. హెల్ప్ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు బాలికలు సమాజంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి బాలికల అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల బాలికలు ,ఎంపీడీవో ఆఫీస్ ఏవో శ్రీనివాసరావు పాటలు కార్యక్రమం లో హైలైట్ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయునిలు కేజీబీవీ ఏపీ మోడల్ పాఠశాల ఏఎస్పేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 10 (ఆంధ్ర) నేవల్ యూనిట్ ఎన్సిసి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాం డర్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామ చంద్రన్ ఆదేశాల మేరకు అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో కే.ఎన్ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల బివినగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడూరు లక్ష్మి ,పి.ధన లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. విజయ్ ప్రకాష్ రావు,ఎన్సిసికేడెట్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నెల్లూరు: సృష్టికి జీవం బాలిక సంరక్షణ తోనే సాధ్యమని , ఆడపిల్ల లేనిదే సృష్టికి మనుగడ లేదని స్థానిక మెడికల్ ఆఫీసర్-2 ఎల్.సాయి ప్రియాంక అన్నారు. గుడ్లూరు మండలంలోని మొగుళ్లూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో జాతీయ బాలిక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఎస్సై ప్రసాద్ రెడ్డి , వైద్య అధికారి సాయి ప్రియాంక లు పాల్గొని బాలిక దినోత్సవ ప్రత్యేకత గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ కె.సింధు, సి.హెచ్.ఓ భాస్కర్ రావు, ఏ.ఎన్.ఎం కవల కుమారి , పీఈటీ కె.చిట్టెమ్మ , స్టెల్లా , ఎం.ఎస్.హెచ్.పీలు, ఆశాలు, 104 సిబ్బంది మరియు వైద్య, పోలీస్ , పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

రాపూరు గురుకుల పాఠశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరులో గిరిజన గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న ముగ్గురు అమ్మాయిలు సోమ వారం సాయంత్రం 8 గంటల సమయంలో హాస్టల్ నుండి తప్పి పోయారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ మందా రాణికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె షారుక్ మాట్లా డుతూ రాపూరు గిరిజన గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న ముగ్గురు అమ్మా యిలు అదృశ్యం కావడం దారుణం అన్నారు. హాస్టల్ విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వాచ్‌మెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో గతంలో కూడా అనేక రకాల ఘటనలు జరి గాయని, అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించి బాధి తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విష్ణు చరణ్ పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు ఉచిత భోజనం

విశాలాంధ్ర-చిట్టగుంట: బోగోలు మండ లం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు సంవత్సర మంతా ఉచితంగా భోజనం వసతి కల్పిస్తామని కాంద్ర సతీష్ నాయుడు యువ నేస్తం బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చాయని మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి కళాశాలకు వస్తున్న విద్యార్థులు భోజనం తెచ్చుకుని వెసులు బాటు లేక పస్తులు ఉండాల్సి వస్తోందని తెలుసుకున్న యువ ఇంజనీర్ కాంద్ర సతీష్ నాయుడు సంవత్సరమంతా విద్యార్థుల భోజనానికి అవసర మయ్యే బియ్యం అమరాచారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు డాక్టర్ ఆనంద సాగర్ అవసరమైన నిత్యావసర వస్తువులు అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. వారిద్దరికీ కళాశాల విద్యార్థులు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వెంకటపతి, డాక్టర్ ఆనందసాగ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శింగన్న హఠాన్మరణం జనసేన ఆర్థిక సాయం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఎండ్లూరి సింగయ్య అనారోగ్యం కారణంగా పోకూరు బస్టాండ్ సెంటర్ లో చిన్నబంకు పెట్టుకుని చాక్లెట్లు, బిస్కెట్లు అమ్ముకొని జీవనం సాగిస్తుండేవాడు. హఠాత్తుగా గుండెపోటు రావడంతో వైద్యశాలకు వెళ్లే లోపే మరణించారు. ఈ సంఘటనపై చలించిన డాక్టరు మహిధర్ నాయుడు వెంటనే శింగయ్య కుటుంబానికి జనసైనికుల ద్వారా 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గతంలోనూ కరోనా సమయంలో వలేటివారిపాలెం మండలం మొత్తం పేద కుటుం బాలకు ఐదు రకాల కూర గాయలను పంపిణీ చేశారు. ఆయన దాతృత్వాన్ని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండ్లూరి రమేష్, బాలు, పుల్లయ్య భూషణం, రాంబాబు, అబ్రహం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర- నెల్లూరు: మండలం కేంద్రమైన కలిగిరిలో డంపింగ్ యార్డ్ పక్కన నివాసం ఉంటున్న వేట గిరి వెంకయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందగా పంచాయతి ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి మంగళవారం వెంకయ్య కుటుంబీకులకు పాలూరు మాల కొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గిరిజనుడైన వెంకయ్య అనారోగ్య కారణంగా మృతి చెందగా కుటుంబీకులు దగ్గర కర్మకాండలు చేయటానికి డబ్బులు లేవని ఉప సర్పంచ్ ను ఆశ్రయించగా ఆర్థిక సహాయం పై ట్రస్టు ద్వారా అందిం చారు. గత కొద్ది సంవత్సరాలుగా కలిగిరి మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి పాలూరు కొండారెడ్డి టెక్నో అసోసియేషన్, పాలూరు మాల కొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తన వంతుఆర్థిక తన వంతు సహాయం నిరుపేదలకు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థిక సహాయం ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ఆయన తెలిపారు.

ముమ్మరంగా తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డి ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం 40 ఉపాధ్యా య సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డి ప్రచారం ముమ్మరం చేశారు. ప్రధానంగా ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయులపై దృష్టి కేంద్రీకరిం చారు. మార్చిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిసిన నేపథ్యంలో అభ్యర్థు లు ప్రచారంపై దృష్టి సారించారు. ఎల్ సి రమణారెడ్డి ఓటర్లను వ్యక్తిగతంగా కలుసుకొని తన అజెండా ఏమిటో వారికి అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. గత రెండు రోజులుగా నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగరం, నెల్లూరు మండలం, కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో ఎల్సీ రమణారెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కోవూరు మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ , జూనియర్ కాలేజీలు పాటూరు , ఇనుమడుగు , జూనియర్ కాలేజీ , లేగుంటపాడు ,వేగూరు , గండ వరం , నార్త్ రాజుపాలెం , ఎల్లాయపాలెం హైస్కూళ్ళలో చేశారు .ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల 'ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమారెడ్డి 'ఏపీటీఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు దశరధరామయ్య జనరల్ సెక్రటరీ హజరత్ , బాలకృష్ణమూర్తి , సుధాకరరెడ్డి , నరసారెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా నెల్లూరు నగరంలో ఉపాధ్యాయులను వ్యక్తిగతంగా వారి ఇళ్లకు వెళ్లి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఎల్ సి రమణారెడ్డి దాదాపు జిల్లాలోని టీచర్లు అందరికీ పరిచయస్తుడు కావడంతో ఆయనను ఉపాధ్యాయు లు సాదరంగా ఆహ్వానించారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆత్మకూరు నియోజ కవర్గ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యం లో ఆర్డిఓ కమల కుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు యామాల మధు, యూనియన్ టౌన్ కార్యదర్శి బి.హజరత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ అని, విశాఖ ఉక్కు ఆంధ్రుని హక్కు అనే నినాదంతో 32 మంది విద్యార్థులు బలిదానం చేశారని, ఆనాడు పార్టీలు, జెండాలు పక్కన పెట్టి సమైక్యంగా పోరాటం చేసి స్టీల్ ప్లాంట్ సాధించుకున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇంకనైనా కళ్లు తెరవాలని విశాఖ ఉక్కు ప్రైవేటుకరించే ఆలోచన మాను కోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించడానికి విలువైన భూములను కాజేసే కుట్ర జరుగుతోందని విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీ లు అందరూ ఏకం కావాలని, ఇకనైనా నరేంద్ర మోడీ ప్రైవేటీకరణను విరమించుకోకుంటే ఉద్యమం మరింత ఉధృతంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరీ చెంచయ్య వాసు, నాగేంద్ర, గోవిందు, సీపీఐ నాయకులు శేషాద్రి పాల్గొన్నారు.

అద్దంకి నియోజకవర్గ వైసీపీ సమావేశంలో బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అద్దంకి నియోజక వర్గ వైసీపీ సమావేశం నియోజకర్గ ఇన్‌చార్జి కృష్ణ చైతన్య అధ్యక్షతన మేదరమెట్లలో నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు, బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణరావు, రాజ్యసభ సభ్యులు రీజనల్ కోఆర్డినేటర్ బీద మస్తాన్ రావు, తిరుపతి శాసనసభ్యులు రీజినల్ కోఆర్డినేటర్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అద్దంకి నియోజకవర్గ మాజీశాసన సభ్యులు చెంచు గరటయ్య, నియోజకవర్గ ఇతర నాయకులు పాల్గొన్నారు.తదుపరి రీజనల్ కోఆర్డినే టర్లు విడివిడిగా నాయకులను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకొని, వైసీపీ పటిష్టతకు సూచనలు చేశారు.

ముంగమూరులో బేటి బచావో బేటి పడావో

విశాలాంధ్ర- చిట్టగుంట: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీ య మహిళా దినోత్సవం ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ముంగ మూరులో ఘనం గా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయి సుప్రజ వినోద్ ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ సమావే శాలు గృహ సందర్శనలు నిర్వహించి బాల్య వివాహాలను అరికట్టాలని, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి ఆడపిల్లను చదివించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండయ్య, మహిళా సంరక్షణ కార్యదర్శి సుజాత, అంగన్ వాడీ కార్యకర్తలు సునీత, కోటేశ్వరి పాల్గొన్నారు.

కనిగిరి రిజర్వాయర్ రక్షణ రాతి తిప్ప ధ్వంసం

జేసీకి బీజేపీ నాయకుల ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అధికారుల అండతోనే మైనింగ్ మాఫియా చెలరేగిపోయింది. రిజర్వాయర్ ఉనికికే ప్రమాదం సంభవిస్తుంది. రిజర్వాయర్ రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని జేసి కూర్మనాథ్ కు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ డిమాండు చేశారు. బుచ్చిరెడ్డిపాలెం ఒవేరు పంచాయ తీలో కనిగిరి రిజర్వాయర్‌కు ఉత్తరభాగాన రక్షణ కట్టగా ఉన్న రాతి కొండలను ఏ ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీగా ధ్వంసం చేశారు. 50 శాతం రాతి కొండలు భారీ గుంతలుగా మారాయని, అధికారుల నిర్లక్ష్యానికి కనిగిరి రిజర్వా యర్ నుండి సిపేజ్ నీరు బయటకు వచ్చిందన్నారు. రాతి తిప్పలను ధ్వంసం చేయడం ఆపకపోతే కనిగిరి రిజర్వాయర్‌కు పెను ప్రమాదం పొంచిఉందన్నారు. మైనింగ్ మాఫియా ఆగడాలను ఉక్కు పాదంతో అణచివేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకా ప్రవీణ్ కుమార్ మువ్వల రాంబాబు ఆదినారాయణ, మారం కృష్ణ, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

26న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయండి

అఖిలపక్ష రైతుసంఘాలకు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధా నాలు నిరసిస్తూ ఈనెల 26వ తేదీ నెల్లూరు నగరం లోని ఏబీఎస్ స్కూల్ మైదానం నుండి ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ట్రాక్టర్ ర్యాలీని జయప్ర దం చేయాలని అఖిలపక్ష రైతు సంఘం నాయ కులు పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరు లోని సిఐటియు కార్యాలయంలో జరిగి న విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతాంగ నికి వ్యతి రేకంగా చేసిన చట్టాలను 500 రైతు సంఘాలు సమైక్యంగా పోరాటం చేసి ఆ చట్టాలను రద్దు రద్దు చేయించి విజయం సాధించాయని, అయితే నేటికీ ఆ పోరాటంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. రైతులపై మోపిన అక్రమ కేసులను నేటి వరకు రద్దు చేయడం సమంజసం కాదని ఇది కేంద్ర ప్రభుత్వం తన పట్టు విడి రైతుకు న్యాయం చేసే విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి విడాలని వాళ్లు డిమాండు చేశారు. పలు రకాల రైతాంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 26వ తేదీ దేశ వ్యాప్తంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా నెల్లూరులో కూడా ట్రాక్టర్ ర్యాలీ ఏబీఎస్ స్కూల్ మైదానం నుండి వీఆర్ కాలేజీ వైదానం వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఆత్మకూరు ఉదయగిరి ప్రాంతా లలో కూడా అదే రోజు ఎడ్లబండ్ల, ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని రైతులు ఈ ప్రాంతాలలో జరిగే నిరసన కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసన తెలపాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో రైతు సంఘాల అఖిలపక్ష నాయకులు చిరసాని కోటిరెడ్డి గంగపట్నం రమణయ్య పులిగండ్ల శ్రీరాములు ఎస్.కె షాన్వాస్ మూల వెంకయ్య గోపాల్ పాల్గొన్నారు.